

# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నత విద్య

• బ్రోచర్ విడుదల చేసిన ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** అంతర్జాతీయ పోకడలు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ఉన్నత విద్యామండలి(టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం కొత్తగా ప్రవేశపెట్టిన మల్టీడిసిప్లినరీ యూజీ, పీజీ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన సమగ్ర బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... రైజింగ్ తెలంగాణ 2047, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా మార్చడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, క్లైమేట్ సైన్స్ వంటి భవిష్యత్తులో డిమాండ్ ఉండే రంగాల్లో కొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. కొత్త విద్యా విధానంలో భాగంగా 3 లేదా 4 ఏళ్ల డిగ్రీ కోర్సులు, మల్టిపుల్ ఎంట్రీ, ఎగ్జిట్ ఆప్షన్లు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ) వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కోర్సులపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు టీ- శాట్‌లో ప్రత్యక్షప్రసారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొ. పురుషోత్తం, ప్రొ. ఎస్.కె. మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

కొడిమ్యాల, మార్చి 16(ఆంధ్రజ్యోతి): డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞాణం ప్రతి ఒక్కరికి అవసరం అని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరసింహ అన్నారు. సోమవారం మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ బ్యూట్ క్యాంప్ ప్రాంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫిషింగ్, సురక్షిత సమాచార మార్పిడికి ప్లెయిన్ టెక్స్‌ను సైబర్ టెక్స్‌గా మార్చడం ఎందుకు అనె అవసరం అనె విషయాలపై వివరించారు. అంతకుముందు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కృతిమ మేదస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపద్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపద్యంలో విద్యార్థులు సైబర్ నేరాల భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీఎస్ఈ విభాగా అధిపతి డాక్టర్ కె. షాహూ చత్రపతి, వివిద విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నరసింహ

# సైబర్ భద్రతపై అవగాహన

**కొడిమ్యాల, న్యూస్‌టుడే:** ప్రతి విద్యార్థి సైబర్ భద్రత ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ వాల్‌నెట్ హైదరాబాద్ సంస్థ వ్యవస్థాపక, సీఈవో రాకేశ్ అన్నారు. జేఎన్టీయూ నాచుపల్లి కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్' థియరీ, హ్యాండ్స్ ఆన్ ల్యాబ్స్ అండ్ ఛాలెంజ్ బేస్డ్ లెర్నింగ్ అనే అంశంపై మూడు రోజుల కార్యశాలను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. వివిధ సైబర్ దాడుల గురించి నేర్చుకుంటూ ప్రాక్టికల్‌గా అనుభవం పొందేలా శిక్షణ ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ నర్సింహ, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మంథని, సిరిసిల్ల, శ్రీచైతన్య, వాగేశ్వరి, ఇతర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.